కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 04, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

- కార్మికుల హక్కులను కాపాడి అండగా ఉండేది బీ.ఆర్.యస్ పార్టీనే



**కొత్తగూడెం, కెరటం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ లో సింగరేణి కార్మికులను కలిసి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన బి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు కోరారు.

# బీఆర్‌యస్ పార్టీదే భవిష్యత్..

- కేసీఆర్ పాలన మళ్లీ రావాలంటున్న ప్రజలు
- పాల్వంచ మండల బీ.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎంపీలు నామ, వద్దిరాజు
- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు





**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని అలానే కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడుతా నని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శుక్రవారం నాడు పాల్వంచ లోని గణేష్ సాయి కన్వెన్షన్ హాల్ నందు బీ.ఆర్.యస్ పార్టీ పాల్వంచ మండల మరియు టౌన్ ముఖ్య నాయకులతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తో కలిసి పాల్గొన్న ఆయన పాల్గొని



మాట్లాడుతూ జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఏనాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం మన రాష్ట్ర ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల ఎంపీలు మిగతా 2లో..

## వడదెబ్బతో గిరిజన మహిళ మృతి

### రెండు రోజులలో మండలంలో మూడు వడదెబ్బ మరణాలు



**కెరటం న్యూస్ ప్రతినిధి**
**దుమ్ముగూడెం:** వడదెబ్బతో మండల పరిధి మారుమూల గ్రామం చెందిన సున్నం చిన్నక్క( 52 ) శుక్రవారం మరణించింది ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం మండలం అడవి రామవరం గ్రామానికి చెందిన సున్నం చిన్నక్క కుటుంబం ఈ ఏడాది రబి సీజన్లో వ్యవసాయ మోటర్ ఆధారంగా తమ భూమిలో వరి పొలం వేశారు ఇటీవల వరి పొలాన్ని కోసి కుప్పనూరుపిడి చేసే క్రమంలో కుటుంబీకులు వరి మోపులను పడుగు వేసి ట్రాక్టర్ తొ తొక్కించారు కాగా గురువారం పడుగు వేసిన గడ్డిని ఎండని లెక్కచేయకుండా చిన్నక్కలాగింది దీంతో ఎండ దెబ్బ తిన్న చిన్నక్కకి గురువారం సాయంత్రం నుండి తీవ్రంగా విరోచనాలు అవడంతో అస్వస్థకు గురైంది. చిన్నక్క పరిస్థితిని గమనించిన కుటుంబీకులు వైద్యం అందించేందుకు భద్రాచలం తరలించి ప్రైవేటు హాస్పిటల్స్ కి తీసుకెళ్లగా ఆమెకు వైద్యం చేయడానికి సదరు ఆస్పటల్ వైద్యులు నిరాకరించారు దీంతో భద్రాచలం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు అయినప్పటికీ చిన్నక్కకి విరోచనాలు మాత్రం తగ్గలేదు దీంతో కుటుంబీకులు మిగతా 2లో..



### కొత్తగూడెంలో ముఖ్యమంత్రి పర్యటన
### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్:** నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం రాత్రి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

# రఘురాం రెడ్డిని ఆదరించి.. కాంగ్రెస్‌కే జై కొడదాం

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి
- అందరికీ లబ్ధి కలిగేలా పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- పెనుబల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రోడ్ షోకు విశేష స్పందన



**పెనుబల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రజాసేవ కోసం లోక్ సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం మిగతా 2లో..



### కాంగ్రెస్ గెలిస్తే ట్రిబుల్ ఆర్ టాక్స్

- బీజేపీ గెలిస్తే ఖమ్మం అభివృద్ధి: తాండ్ర వినోద్ రావు
- ఖమ్మం టూ టౌన్‌లో రోడ్ షోకు విశేష స్పందన
- ఉత్సాహంగా పాల్గొన్న సీనియర్ నేత దేవకి వాసుదేవ రావు

3 లో

## వడదెబ్బతో గిరిజన మహిళ మృతి

(మొదటిపేజీ తరువాయి..)

మరో ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించేందుకు చిన్నక్కని తరలిస్తున్న క్రమంలో కొనఊపిరితో ఉన్న ఆమె ప్రాణం విడిచింది. మృతురాలికి భర్తతోపాటు కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉ న్నారు ఇలా ఉండగా అధిక ఉష్ణోగ్రతతో మండలంలో మే 2,3 తేదీల రెండు రోజుల వ్యవధిలో వడదెబ్బ కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు గురువారం చింతగుప్ప గ్రామానికి చెందిన తోడం వెంకటేష్ ( 25) వడదెబ్బతో తీవ్ర విరోచనాలతో గురువారం మరణించగా శుక్రవారం మహాదేవపురం గ్రామానికి చెందిన పశువుల కాపరి పాయం లక్ష్మయ్య అడవి రామవరం గ్రామానికి చెందిన సున్నం చిన్నక్క లు శుక్రవారం వడదెబ్బతో ప్రాణం విడిచారు లి వడదెబ్బతో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. లి వడ దెబ్బతో గత రెండు రోజులలో వరసగా మూడు వడదెబ్బ మరణాలు సంభవించాయనీ ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ దుమ్ముగూడెం మండలం అధ్యక్ష లు సాయన్న ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు ఎండ తీవ్రత మరి కొద్దిరోజుల ఉంటుందన్న వాతావరణ నిపుణుల సూచనల మేరకు మండలంలో గ్రామాలలో ఎండ తీవ్రత సమయంలో ప్రజలు బయటకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఎండ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు చేపట్టాలని వడదెబ్బ మరణాలు జరగకుండా చూడాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్ గూటికి చేరిన ఖమ్మం మేయర్








**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ,11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్,13 డివిజన్ కొత్తపల్లి నీరజ గార్లకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ నగర అధ్యక్షులు జావేద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,సాదు రమేష్ రెడ్డి గారు, పాలేపు వెంకటరమణ, కార్పొరేటర్లు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌యస్ పార్టీదే భవిష్యత్..

(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడలేదని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు లేక రైతాంగంతో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎకరాకు 25 వేలు పంట నష్టపరిహారం తో పాటుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బిడ్డగా ఎప్పుడు రైతు శ్రేయసు కోసం ఆలోచిస్తా అని అందులో భాగంగానే నష్టాల్లో ఉన్న రాజేశ్వరపురం షుగర్ ఫ్యాక్టరీ కొనుగులు చేసి ఆనాటి నుండి నేటి వరుకు రైతుల కోసమే నడపడం జరుగుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన బరోసా ఇచ్చారు.

# రఘురాం రెడ్డిని ఆదరించి.. కాంగ్రెస్‌కే జై కొడదాం

(మొదటిపేజీ తరువాయి..)

రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందా మని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వీఎం బంజర రింగ్ సెంటర్‌లో అభ్యర్థి రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాటలతో వాళ్లు ఇంతకాలం మోసం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పోటీ చేసిన తనను ఇక్కడి ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకున్నారని.. అలాగే రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జాతీయస్థాయిలో మన గళం వినిపించేలా అన్న నిలబడతారని అభయమిచ్చారు.

ఆదర్శంగా మన పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం.. అన్నింటినీ అమలు చేసే చర్యలు చేపట్టిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు.



మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజా సంక్షేమ పాలన అందుతో%శీ%దని వివరించారు.

**నిరంతరం ప్రజలతోనే ఉంటా: రఘురాం రెడ్డి**

తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎంపీగా నిరంతరం ప్రజలతోనే ఉండి సేవలు అందిస్తానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మత తత్వ బీజేపీని, ప్రజలను మరచిన బీర్‌ఆర్‌ఎస్ ను నమ్మొద్దని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధిరలో హోమ్ ఓటింగ్ ప్రారంభం

- హోమ్ ఓటింగ్ పరిశీలిస్తున్న ఆర్డీవో గణేష్




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** శుక్రవారం నుంచి మధిరలో లోక్ సభ ఎలక్షన్ హోమ్ ఓటింగ్ ప్రారంభమైంది. మధిర పట్టణంలోని ఆర్.సి.యం చర్చి రోడ్డులో 110 సంవత్సరాల వయోవృద్ధుడు పి. పుల్లయ్య హోమ్ ఓటింగ్ ను వినియోగించుకున్నారు. ఈ హోమ్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో గణేష్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్ ఏ డి ఏ వెంకటేశ్వర్లు, హోమ్ వోటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథంని ప్రారంభించిన ఎంపీపీ రేసు లక్ష్మి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ ఎన్నికల రథాన్ని దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో పార్టీ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రేసులక్ష్మి ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణ మూర్తి లు ప్రారంభించారు ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బి అర్ ఎస్ పార్టీ మాహోభూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత గారి ఎన్నికల గుర్తు కారు గుర్తు పై ఓటు వేసి పార్లమెంట్‌లో మన తెలంగాణా హక్కుల కొరకు మన గళం వినిపించే నాయకురాలు శ్రీమతి మాలోతు కవిత నీ మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో మన నియోజకవర్గ నుండి అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గత 10 ఏండ్లలో కేసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కేసిఆర్ తెలంగాణాకు మొదటి ముఖ్యమంత్రిగా గ్రామాల లో మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతి 500కుటుంబాలకు ఒక గ్రామపంచాయితిని చేసి పాలనను ప్రజలవొద్దకు వొచ్చేవిధంగా గ్రామాల అభివృద్ధి కి శ్రీకారం చుట్టారన్నారు అభివృద్ధి చేసే బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి మలోత్ కవిత గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక కార్యకర్త ఒకసైనికుడిలా పనిచేయాలని అన్నారు ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు.పార్టీ అధికారప్రతినిది ఎండి జానీపాషా తునికి కామేష్.ప్రగళ్లపల్లి ఎంపీటీసీ మడకం రామారావు. పార్టీ సోషల్ మీడియాఅధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు. జీలకర్ర గంగరాజు. కొండపల్లి నరేంద్ర.తంత్రంపల్లి వెంకటేశ్వరావు.నోముల రామిరెడ్డి.అనిల్. వాగే కిట్టు. శెట్టి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే త్రిబుల్ ఆర్ టాక్స్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కాంగ్రెస్ ఖమ్మంలో గెలిస్తే త్రిబుల్ ఆర్ టాక్స్ ఉంటుందని, బీజేపి గెలిస్తే ఖమ్మం సమగ్ర అభివృద్ధి జరుగుతుందని పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఆయన శుక్రవారం ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ సెంటర్ లో సందడి సందడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. డబ్బు వాయిద్యాల, కోలాటాలు మధ్య వినోద్ రావుకు పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ – మండు టెండను లెక్క చేయకుండా రోడ్ షో కి వచ్చినందుకు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏసీ గదుల్లో కూర్చుంటే సమస్యలు ఎలా తెలుస్తాయని ఆన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో మోడీ నిధులతోనే సెంట్రల్ లైటింగ్, పార్కులు, రోడ్లు అభివృద్ధి జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి తప్పుడు వాగ్దానాలతో అధికారులకు అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి తమ్ముడు టికెట్ కోసం ట్రై చేసి ఫలించక చివరకు వియ్యంకుడికి ఇప్పించుకున్నారని విమర్శించారు. ఆయన మహబూబాబాద్ కు చెందినవారని మన సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు.



తాను లోకల్ అనే, ఇదే పార్లమెంట్ పరిధిలో అశ్వరావుపేట నియోజకవర్గంలో ఓటు ఉందని తెలిపారు. గత పది ఏళ్ల ఎంపీ పనితీరులో విద్య, వైద్యం, ఉపాధి లేదని మండిపడ్డారు. తెలంగాణలోని పెద్ద నగరం అంటున్నారు ఖమ్మం అభివృద్ధి ఏది అన్నారు. ఖమ్మంలో సరైన ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి బతకాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఖమ్మం అభివృద్ధి చెందితే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏముందన్నారు. ఎన్ ఆర్ ఐ లను ఎందుకు ప్రోత్సహించడం లేదన్నారు. ఎన్నికల రోజు బ్యాలెట్ లో నాలుగో నెంబర్ కేటాయించారని ఓటర్లు ఈ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో 400 సీట్లతో మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ లో అవినీతి జరిగిందని ఆరోపించిన నేతలు అక్కడ ఉండి మళ్ళీ



కాంగ్రెస్ లో చేరి అధికార దర్పం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.
గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రస్తుత ఎంపీ అభ్యర్థి నామాలు పెడతారని విమర్శించారని మళ్ళీ ఆయనకే టికెట్ ఇచ్చి ఎంపీ చేశారని ఆరోపించారు. ఈ ఐదేళ్లు ఎంపీగా తానేమి సాధించారో చెప్పాలని నామా ను ప్రశ్నించారు. కాంగ్రెస్ లో భార్య, తమ్ముడు , కుమారుడు పోయి వియ్యంకుడు కు కు సీటు ఇప్పించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే వారి వ్యాపారాలు, కుటుంబ సభ్యుల్ని ప్రోత్సహించుకుంటారని ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, టౌన్ ప్రెసిడెంట్ టి భద్రం, జిల్లా సెక్రటరీ వేల్పుల సుధాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# నాన్న గెలుపే లక్ష్యంగా..

## తనయుల ప్రచారం

- **ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ నామ కుమారులు**
- **మా నాన్నగారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంట్ కు పంపండి..**
- **స్థానికేతరులను, ఇతర పార్టీల వారిని మాటలను నమ్మకండి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ... నామా నాగేశ్వరరావు తనయులు పృద్వీ తేజ, భవ్యతేజ, సాయిరా%శీ%లు శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా ఓటర్లు నామ నాగేశ్వరరావు తనయులను ఇక్కడి ఓటర్లు స్వయంగా చూసి..బాబు.. నీవు.. నామ గారి బాబువా... అని ఆప్యాయంగా పలకరించి మీ నాన్నగారు మాకు బాగా పరిచయమని కుటుంబ సభ్యులవలె ఆదరిస్తూ.. మాఓటు నామ గారి కారు గుర్తుకే వేస్తాం.. మీరు నిశ్చింతగా ఉండండి..అని ప్రతిచోట ఓటర్లు ఎంపి



అభ్యర్థి నామ తనయులకు ఆప్యాయంగా బదిలిస్తుంటే నామాగారి గెలుపు నల్లేరుపై నడకేనని అక్కడి ప్రజలు పేర్కొ%శీ%టున్నారు....ఎంపి అభ్యర్థి బరిలో నిలిచిన ఇతర పార్టీల నాయకులు స్థానికులు కాదని.. మా నాన్నగారు స్థానికులు అని..మా నాన్నగారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ





మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని వారు ఓటర్లను కోరారు.. ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ గడప గడపకు వెళ్లి నామ గారి విజయాన్ని కాంక్షిస్తూ.. విస్తృత ప్రచారం నిర్వహించారు..ఈసందర్భంగా ప్రతి చోట ఓటర్లు నామా నాగేశ్వరరావు తనయుల ప్రచారం మరియు వారి ఆప్యాయతానురాగాలను చూసి.. ఓటర్లు విశేష స్పందన కనబరిచారు..ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మధు రమేష్, ప్రసాద్ లు తో పాటుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతా

- **ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** లేదు బావ నన్ను నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతానని ఏ కష్టం వచ్చినా వారి పంచన ఉంటానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు శుక్రవారం ములకపాడు లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే నా బలమని అన్నారు కార్యకర్తల కృషితో గెలిచిన తాను భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉబ్బ వేణు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కల్లూరి ఆదినారాయణ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రంగాల వెంకటేశ్వర్ల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి చంటి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు సాంబశివరావు మహిళా సంఘం అధ్యక్షురాలు మధ్యకుమారి చిలక వెంకటరమణారెడ్డి సేవాదళ్ డివిజన్ అధ్యక్షుడు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు ఆదివాసీ నాయకులు మొర్రం వీరభద్రం దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ పెద్ద నల్లబెల్లి మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు అన్నం నారాయణ మూర్తి గారు సీతారాంపురం ఉపసర్పంచ్ మాజీ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమిని గెలిపించండి... రాజ్యాంగాన్ని రక్షించండి...

- **మొహమ్మద్ సలాం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఇండియా కూటమిని గెల్పించాలని రాజ్యాంగాన్ని భరతదేశాన్ని కాపాడాలని సిపిఐ నేత ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ప్రచారకార్యదర్శి మొహమ్మద్ సలాం విజ్ఞప్తి చేశారు. స్థానిక వాహిదియా మస్జీద్ వద్ద ఖమ్మం పార్లిమెంట్ అభ్యర్థి శ్రీ రఘురామి రెడ్డి గారిని గెల్పించాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మొహమ్మద్ సలాం మాట్లాడుతూ ఒక దేశ ప్రధాని హోమ్మంత్రి కులాలని అడ్డం పెట్టి మతోన్మాదులు పెంచి అల్లర్లు సృష్టించి ఎన్నికల్లో ఓట్లు సంపాదించటం కోసం ఎంత వరకు అయిన దిగ జరుతున్న బీజేపీ ని ఓడించాలని సలాం విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయటం కోసం పాకిస్తాన్ కుట్ర చేస్తుందని యోగి మాట్లాడుతూ కాంగ్రెస్ ని గెల్పిస్తే ఆఫఘానిస్తాన్ అయిపోతుందని వీరికి ఇది తప్ప ఏది చేతకాదు అని 10సంవత్సరాలలో ప్రజల్లో నూరిపోసింది మతోన్మాదని బీజేపీ పెంచి పోషించింది కమ్యూనిస్టు పార్టీలు బాలపరిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రఘురామి రెడ్డి గారిని గెల్పించాలని కాంగ్రెస్ నాయకుడు అవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ రెహమాన్, %ం౧% మీరా, అహ్మద్, ఎండీ మజీద్, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- **బీ.ఆర్.యస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**





**అశ్వారావుపేట, కెరటం న్యూస్:** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేట లో శుక్రవారం నాడు సాయంత్రం బి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు కారు గుర్తుపై ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు గారు, తాటి వెంకటేశ్వర్లు గారు సహా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర సమక్షంలో సొంత గూటికి వచ్చిన రుద్ర ప్రదీప్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో బిజెపి నేత రుద్ర ప్రదీప్ బీఆర్ఎస్ నుంచి సొంత గూటికి తిరిగి బీజేపీలో చేరారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ నుంచి పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు ప్రదీప్ కు పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రదీప్ తో పాటు 24 డివిజన్ కు చెందిన పలువురు కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమ ంలో పార్టీ నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, డాక్టర్ శీలం పాపారావు, మోత్కూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతిచెందిన పాయం లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- **బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణమూర్తి డిమాండ్**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** కూడా దెబ్బకు గురై మరణించిన మహాదేవపురం గ్రామానికి చెందిన సాయం లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యనారా యణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహాదేవపురం గ్రామ%శీ%లో వడదెబ్బతో మృతి చెందిన పాయం లక్ష్మయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారికుటుంబసభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు పశువులు మేపడానికి వెళ్లి ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి వాంతులతో పాయం లక్ష్మయ్య మృతి చెందాడని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నే సత్యనారాయణమూర్తి అన్నారు వడదెబ్బతో మృతిచెం దిన వారికుటుంబానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ట్లుగా రైతు భీమాను వర్తింపచేసి ఆకుటుంబాన్ను ఆదుకోవా లని గ్రామాలలో ఎండతీవ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించి వారికి తగుసుచనలు చేస్తూ ORS ప్యాకేట్స్‌లను అందించేవి ధంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్య ంలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ప్రగళ్లపల్లి ఎంపీటీసీ మడకం రామారావు, పార్టీ సోషల్ మీడియాఅధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, రాజు,సుబ్బారావు దాధితరులుపాల్గొన్నారు.

## బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బీజేపీ అధ్వర్యంలో భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన స్థలంలో రేపు జరిగే బహిరంగ సభను విజవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మదిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు. సభ ప్రాంగణం లో ఏర్పాట్లు ను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణువర్ధన్ రెడ్డి,తాండ్ర వినీత్ రావు,జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,మర్లకట్ల స్వర్ణకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ,ఫుల్ టైమర్ ప్రభాకర్ జి ,గరిడేపల్లి వేణు, కుక్కల రాము, మహేష్ మాదిరాజ్, సాయిరాం పొంటింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా చౌదరికి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు జవ్వాది ఆనందరావు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మాజీ కేంద్రమంత్రి వర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ని హైదరాబాద్ రేణుకా చౌదరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్య అనుచరులు జవ్వాజి ఆనందరావు, డిసిసి కార్యదర్శి అప్పారావు, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, రావట్ల పుల్లాచారి కలిసి రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైన రేణుకా చౌదరికి అభినందనలు తెలియజేశారు. రేణుక చౌదరి వారితో పార్లమెంట్ ఎలక్షన్ గురించి చర్చించి ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గంలో రేపు జరగనున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రామ సహాయం రఘురామ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి

- **దుమ్ముగూడెం సిఐ అశోక్**




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని దుమ్ముగూడెం సీఐ అశోక్ అన్నారు శనివారం .మండల కేంద్రం లక్ష్మి నగరం గ్రామంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి లక్ష్మీ నగరం మూలకపాడు వరకు శుక్రవారం సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్, దుమ్ముగూడెం పోలీసులు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐగారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 141A అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్, సిఆర్పిఎఫ్ఇన్స్పెక్టర్ పి కాశయ్య,ఎస్ఐ కేశవ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బోనకల్‌లో బీజేపీ ప్రభంజనం...

- **పలు పార్టీల నుండి బీజేపీ లోకి చేరికలు**

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైర్ని నాగేశ్వర్ రావు, పులుసు రవి గారు, తూటికుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాపినేని మోహనరావు, గార్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాతా రామచంద్ర రావు, వారి అనుచరులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై ఖమ్మం లోక్ సభ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా








కాంగ్రెస్, సిపిఎం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఎంతోమంది ప్రధానులు అయ్యారు కానీ కేవలం పది సంవత్సరాల కాలం లో భారతదేశం ప్రపంచంలో అన్నిదేశాలకు ఒక ఆదర్శంగా నిలిచి ఉందంటే అది కేవలం నరేంద్ర మోదీ వల్లనే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వర్ రావు గారు, మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు గారు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వడం లేదు?

- **ఎక్కడో వారికి ఓట్లు వేస్తే సమస్యలు తెలియదు**
- **బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా ఇంత వరకు ఆ నగదు ఇవ్వలేదని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రశ్నించారు. మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ వస్తుందని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. మన కోసం.. మన అభివృద్ధి కోసం.. మన భవిష్యత్తు కోసం.. మన ఓటు మన%శీ% వేసుకుందామన్నారు. నాకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచి ఆసుపత్రి, కళాశాల, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా అన్నారు. గ్రామ స్థాయిలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ గడ్డ బిడ్డను.. ఇక్కడే పుట్టి పెరిగా అందుకే ఖమ్మం సమగ్ర అభివృద్ధికి కోసం కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. మన సమస్యలు మనకు తెలుస్తాయి.. ఎక్కడి నుంచో వచ్చిన వారికి ఎలా తెలుస్తాయన్నారు. ఓబీసీ నుంచి వచ్చిన ప్రధాన మంత్రి మోడీ రిజర్వేషన్లు తీస్తారనే ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ బిజెపి ధ్యేయమన్నారు. మీలో ఒకడిని.. 16, 18 గంటలు కష్టపడి మీ కోసం పని చేస్తానని చెప్పారు. కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బట్టు నాగరాజు, జనరల్ సెక్రటరీ లంకపల్లి సాగర్, జిల్లా కార్యదర్శి నున్న రవి కిరణ్. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోటపర్తి సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి నకరికంటి వీరభద్రం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కళ్లెం విజయ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు తథ్యం

- **లింగాల రవికుమార్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని బిఆర్ అంబేద్కర్ ప్రజాసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి లింగాల రవికుమార్ అన్నారు. దేశంలో సోనియా రాహుల్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ద్వారా



ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిని సాధిస్తుందని అనేక ప్రాజెక్టులో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నదని లింగాల రవికుమార్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వర రావు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు సిపిఐ సిపిఎం నాయకుల సహకారంతో భారీ మెజారిటీతో రామసహాయం రఘురాం రెడ్డి గెలవబోతున్నారని లింగాల రవికుమార్ అన్నారు.

# ప్రచారంలో తాండ్ర కుటుంబం బిజీ బిజీ

- **బీజేపీకి అపూర్వ స్పందన పట్ల సంతృప్తి**
- **కమలవికాసం ఖాయం: వినోద్ రావు**







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల తేదీ దగ్గర పడడంతో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కుటుంబం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధ ప్రాంతాల్లో ప్రచారాన్ని ఉధృతం చేసింది. ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తూవు గెలుపు మీద ధీమాను వెలిబుచ్చారు. బీజేపీ అభ్యర్థి వినోద్ రావు ఉదయం సర్దార్ పటేల్ స్టేడియం లో మార్నింగ్ వాక్ తో గురువారం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తో కలిసి జాగింగ్ చేస్తూ మాట్లాడారు. స్టేడియం కు వచ్చిన వాకర్స్ ను, క్రీడాకారులను పలకరిస్తూ ప్రచారం సాగించారు. పాలేరు నియోజకవర్గం లోని ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో జరిగిన భారీ రోడ్ షో లో వినోద్ రావు గారు పాల్గొని ప్రసంగించారు. దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు మరోసారి మోసం చేసేందుకు వస్తారని, ఓటర్లు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ గడ్డ బిడ్డగా ఖమ్మం సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలి కోరారు. పొరుగు జిల్లా నుంచి వచ్చిన వ్యక్తికి ఇక్కడి సమస్యలు ఏమి అర్థమవుతాయని కాంగ్రెస్ అభ్యర్థిపై విసుర్లు విసిరారు. డప్పు వాయిద్యాల మధ్య ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాను పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. స్థానికులు సైతం ఆయనతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం తెచ్చుకున్నారు. వినోద్ రావు సతీమణి వినీల రావు ఖమ్మం పట్టణంలో ఇంటింటి ప్రచారం చేసారు. ఖమ్మం అర్బన్ లోని 9 వ డివిజన్లో ఉదయం, 53 వ డివిజన్ లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సాయంత్రం పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి కరపత్రాలు పంచారు. కళ్లెం విజయా రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, కార్యదర్శి నీలిమ, అర్బన్ అధ్యక్షుడు కొమిలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

"బీజేపీ పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే ఉత్సాహం కలుగుతోంది. మహిళలు నన్ను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఇక్కడ ఈ సారి బీజేపీ ని గెలిపిస్తామని గట్టిగా చెబుతూన్నారు," అని ఆమె చెప్పారు. వినోద్ రావు గారి పెద్ద కుమారుడు, యావత్ ప్రచార బృందం నాయకుడు తాండ్ర వినీత్ గారు వైరా పట్టణంలో పర్యటించారు. గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించి బీజేపీ కి ఓటు వేసి గెలిపించాలని అర్థించారు. బీజేపీ నాయకులు శ్యామ్ రాథోడ్, కృష రాథోడ్ తదితరులు ఉన్నారు. చిన్న కుమారుడు వినయ్ రావు తన వైరా అసెంబ్లీ సెగ్మెంట్ లోని రెబ్బవరం, కరకగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. వారితో పాటు కిసాన్ మోర్చా రాష్ట్ర సభ్యుడు చిల్కురి రమేష్, వైరా అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు."మేము ప్రచారంలో భాగంగా కలుస్తున్నప్పుడు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఆనందం కలిగిస్తోంది. ఈ సారి కూడా మోడీ జీ అధికారంలోకి రావడం అత్యంత అవసరమని వారే అంటున్నారు. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి బీజేపీకి పట్టం కట్టాలన్న నిర్ణయానికి వచ్చారు," అని వినీత్, వినయ్ లు అన్నారు.